సాక్షి తూర్పుగోదావరి

ఆదివారం । 5 । నవంబర్ । 2023



రూ.50,002 విరాళం

అయినవిల్లి: విఘ్నేశ్వరస్వామి ఆలయంలో అన్నదాన పథకానికి తెలికిచెర్ల అవినాష్ (కాకినాడ జిల్లా అన్నవరం) శనివారం రూ.50,002 విరాళం సమర్పించారు.



సూర్య దేవాలయానికి విరాళం

గోకవరం: శ్రీస్కంద బాలాజీ సూర్య దేవాలయం నిర్మాణానికి రాజమహేంద్రవరానికి చెందిన కందగడ్ల వెంకట కృష్ణారావు కుమారుడు భానుప్రకాష్ శనివారం రూ.1,18,118 విరాళం సమర్పించారు.

డెల్టాలకు నీరు విడుదల



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి శనివారం తూర్పు డెల్టాకు 2 వేలు, మధ్య డెల్టాకు 2,300, పశ్చిమ డెల్టాకు 6 వేల క్యూసెక్కుల నీటిని వదిలారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 10.90 అడుగులకు చేరింది.

న్యూస్‌రీల్

నీరూస్ షోరూం ప్రారంభంలో శ్రీలీల సందడి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సినీ నటి శ్రీలీల తదితరులు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో శనివారం నీరూస్ షోరూం ప్రారంభ కార్యక్రమంలో సినీనటి శ్రీలీల సందడి చేశారు. జవహర్ లాల్ నెహ్రూ రోడ్డులో కొత్తగా ఏర్పాటు చేసిన ఈ షోరూంను ఆమె జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీలీల మాట్లాడుతూ మహిళలు, చిన్నారులకు అన్ని రకాల వస్త్రాలు నీరూస్ షోరూంలో లభిస్తాయన్నారు. శుభకార్యాలకు, పండుగల సమయంలో గుర్తుకు వచ్చే పేరు నీరూస్ ఒక్కటేనన్నారు. సంప్రదాయ వస్త్రాల నుంచి ఆధునికత వరకూ అన్ని వస్త్రాలు అందుబాటు ధరల్లో ఉన్నాయన్నారు. సరసమైన ధరలకు ఎత్నిక్ వేర్ అందించటం ఈ షోరూం ప్రత్యేకతన్నారు. అనేక రకాల కంజీవరం, ధర్మవరం, ఉప్పాడ, పోచంపల్లి, గద్వాల్, బెనారస్ బ్రోకేడ్ పట్టువస్త్రాలు లభిస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఎంబ్రాయిడరీ, ఫ్యాషన్ డిజైన్ చీరలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో రుడా మాజీ చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, మాజీ కార్పొరేటర్ గూడూరి రాధిక, కొత్త విజయరాజ్యలక్ష్మి,ఎం సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీలీల డ్యాన్స్ చేసి అభిమానులను అలరించారు.

రక్తహీనత నివారణకు ప్రత్యేక చర్యలు

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): జిల్లాలో రక్తహీనత లోపం వున్న గర్భిణులు, కిశోర బాలికలు, చిన్నారులను గుర్తించి, వారికి క్రమం తప్పకుండా ఐరన్ మాత్రలతో పాటు పోషకాహారం అందిస్తున్నామని కలెక్టర్ మాధవీలత అన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, వైద్యం, శిశు, మహిళా సంక్షేమం, జగనన్నకు చెబుదాం, పాఠశాల విద్య, నాడు - నేడు రెండో దశ పనులు, విక్షిత్ భారత్ సంకల్పయాత్ర తదితర అంశాల పురోగతిపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి శనివారం అమరావతి నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ మాధవీలత, జేసీ తేజ్ భరత్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ పది నుంచి 19 ఏళ్ల వయసున్న 41,035 మంది బాలికలకు పరీక్షలు నిర్వహించగా, వారిలో 14,385 మందికి తేలికపాటి, 15,625 మందికి మోస్తరుగా రక్తహీనతను గుర్తించామన్నారు. రక్తహీనతను అధిగమించేందుకు వీరందరికీ పౌష్టికాహారం, మెడిసన్ అందజేస్తున్నామన్నారు. 6,732 మంది గర్భిణులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించి, లోపాన్ని గుర్తించిన 1,277 మందికి, అలాగే ఐదేళ్ల లోపు చిన్నారులు 83,572 పరీక్షలు నిర్వహించి, వారిలో 1,720 మందికి హిమోగ్లోబిన్ శాతం పెంచేందుకు మెడిసిన్, పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు.

కరెంటు ఆగేదే..లే



- అన్ని గ్రామాలకూ త్వరలో త్రీఫేజ్ కరెంట్
- వ్యవసాయ విద్యుత్‌కు ప్రత్యేక లైన్ల ఏర్పాటు
- పరిశ్రమలకు 24 గంటలూ సరఫరా
- ఉమ్మడి తూర్పునకు ఆర్‌డీఎస్ఎస్ స్కీం
- రూ.404.5 కోట్లతో మొదలైన పనులు

పల్లెల్లో విద్యుత్ వెలుగులు విరాజిల్లనున్నాయి. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న పల్లె వాసుల త్రీఫేజ్ కరెంట్ కల త్వరలో సాకారం కానుంది. పల్లెలతో పాటు వ్యవసాయం, పారిశ్రామిక రంగాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలనే సంకల్పానికి ఏపీ ఈపీడీసీఎల్ శ్రీకారం చుట్టింది. దీంతో లో - ఓల్టేజీ, ట్రిప్ అవ్వడం, ఓవర్ లోడ్, తరచూ సరఫరాలో అంతరాయాల వంటి సమస్యలు పరిష్కారం కానున్నాయి.

సాక్షి ప్రతినిధి, కాకినాడ: గ్రామాలకు ఇప్పటి వరకూ సింగిల్ ఫేజ్ విద్యుత్ లైన్లు ఉన్నాయి. ఫలితంగా పరిమిత వ్యవధిలోనే మంచినీటి సరఫరా జరుగుతోంది. చాలా గ్రామాలు ఏళ్ల తరబడిలో - ఓల్టేజీ సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఇంతవరకూ జిల్లా, మండల కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లో మాత్రమే త్రీఫేజ్ విద్యుత్ సరఫరా జరుగుతోంది. పల్లెల్లో విరివిగా స్థలాలున్నా పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపడం లేదు. పట్టణాలు, నగరాల వైపు తరలిపోతున్నారు. ఇలాంటి పరిస్థితులను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం దీని పరిష్కారానికి చొరవ చూపింది. ముందుకు వచ్చే రాష్ట్రాలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ అందజేస్తోంది.

గుజరాత్ తరహాలో..

నరేంద్ర మోదీ సీఎంగా ఉన్న సమయంలో గుజరాత్‌లో విజయవంతంగా అమలు చేసిన రీవాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీము(ఆర్‌డీఎస్ఎస్)ను కేంద్రం మన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు మంజూరు చేసింది. ఈ స్కీము ద్వారా గ్రామాల్లో 24 గంటలూ నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు అవకాశం కలగనుంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రూ. 404.05 కోట్లు కేటాయించింది. ఈ నిధుల్లో 60 శాతం కేంద్రం గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా ఇస్తోంది. మిగిలిన 40 శాతం కూడా ఇంటర్నల్ గ్రాంట్ నుంచి విడుదల చేస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ స్కీము మన జిల్లాకు దక్కింది.

ఒకేసారి అన్నింటికీ సరఫరా

ఆర్‌డీఎస్ఎస్ పథకంలో భాగంగా గ్రామాలకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు వ్యవసాయ రంగానికి ప్రత్యేక ఫీడర్లతో డెడికేటెడ్ విద్యుత్ లైన్లు ఏర్పాటు కానున్నాయి. ప్రస్తుతం వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా చేసే సమయంలో చిన్న, మధ్యతరహా, కుటీర (సామిల్లులు, పిండిమరలు, కారం మిల్లులు) పరిశ్రమలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారు. వ్యవసాయంతో పాటు పరిశ్రమలకు ఒకేసారి విద్యుత్ సరఫరా చేయాలనే ఆకాంక్ష కూడా ఈ స్కీము ద్వారా నెరవేరనుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఏపీ ఈపీడీసీఎల్ సంస్థ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా యుద్ధప్రాతిపదికన ఆర్‌డీఎస్ఎస్ పనులు చేపడుతోంది.

ఏ రంగానికీ ఇబ్బంది కలగకుండా..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే డెల్టాతో సమానంగా మెట్ట ప్రాంతంలో సాగుకు సానుకూల పరిస్థితులు కల్పిస్తున్నారు. వ్యవసాయ రంగానికి 9 గంటల విద్యుత్ సరఫరా మరింత పకడ్బందీగా అందించేందుకు తాజా పథకం ఉపకరించనుంది. చంద్రబాబు పాలనలో వ్యవసాయానికి విద్యుత్ ఎప్పుడు ఇస్తారో ఎప్పుడు నిలిపివేస్తారో తెలియని అయోమయం. ఇలాంటి పరిస్థితులకు సీఎం జగన్ ఫుల్‌స్టాప్ పెట్టారు. వ్యవసాయానికి ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య తొమ్మిది గంటల పాటు సరఫరా జరిగేలా క్రమబద్ధీకరించారు. దీనివల్ల రైతులకు ఎంతో మేలు కలుగుతోంది. వ్యవసాయానికి 9 గంటలు, చిన్న, మధ్యతరహా సహా అన్ని రకాల పరిశ్రమలకు 24 గంటలూ విద్యుత్ సరఫరా చేసేందుకు విడివిడిగా విద్యుత్ లైన్లు ఏర్పాటుకానున్నాయి. ఏ రంగానికీ ఇబ్బంది కలగకూడదనే సదుద్దేశంతోనే వ్యవసాయానికి డెడికేటెడ్ వ్యవస్థ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.

ఇప్పటికే పనులు మొదలు

ప్రాజెక్టులో భాగంగా తొలి దశలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 27 సబ్ స్టేషన్లకు సంబంధించిన పనులు మొదలయ్యాయి. గత సెప్టెంబర్ 27న ప్రారంభించిన ఈ పనులను ఏపీఈపీడీసీఎల్ యుద్ధప్రాతిపదికన చేపడుతోంది. ఇప్పటికే రాజానగరం నియోజకవర్గం కోరుకొండతో పాటు పిఠాపురం, రామచంద్రపురం, జగ్గంపేటల్లో పనులు మొదలయ్యాయి. ఇందుకోసం ప్రత్యేకంగా సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, వ్యవసాయ ఫీడర్లు సిద్ధం చేస్తున్నారు. 1920 కిలోమీటర్ల మేర 11 కేవీ డెడికేటెడ్ లైన్ ఏర్పాటు చేస్తున్నారు. మొత్తం ప్రాజెక్టుకు 38 వేలు పైగా విద్యుత్ స్తంభాలు సిద్ధం చేస్తున్నారు.

వచ్చే ఏడాది చివరికి పూర్తి



వచ్చే ఏడాది చివరికి ఆర్‌డీఎస్ఎస్ స్కీము పూర్తి చేయాలని భావిస్తున్నాం. కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో పనులు సమాంతరంగా మొదలు పెట్టాం. డీపీఆర్‌కు అనుగుణంగా లైన్లు వేస్తున్నాం. ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుపై కాంట్రాక్ట్ సంస్థలతో మాట్లాడాం. ప్రత్యేకంగా లైన్ రానుండటంతో వ్యవసాయానికి పగలు 9 గంటల పాటు నిరంతర సరఫరాకు అవకాశం ఏర్పడుతుంది. ఆ సమయంలో మిగిలిన రంగాలకు సరఫరాలో ప్రతిబంధకాలు ఎదురుకావు. పల్లెల్లో త్రీఫేజ్ విద్యుత్ లైన్లు ఏర్పాటు కానుండటంతో సరఫరాలో అంతరాయాలు ఉండవు.

– టీవీఎస్ఎన్ మూర్తి, ఎస్ఈ, ఏపీ ఈపీడీసీఎల్

ఉమ్మడి తూర్పుగోదావరిలో...

డివిజన్లు	సబ్‌స్టేషన్లు	ట్రాన్స్‌ఫార్మర్లు	వ్యవసాయ ఫీడర్లు
కాకినాడ	03	29	01
పెద్దాపురం	02	675	14
రాజమహేంద్రవరం రూరల్	06	366	81
రాజమహేంద్రవరం సిటీ	01	26	05
రామచంద్రపురం	05	117	30
అమలాపురం	05	172	20
రంపచోడవరం	02	---	02
జగ్గంపేట	03	642	51

మెట్ట వ్యవసాయానికి మేలు



30 ఏళ్లుగా బోర్లపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్నాను. విద్యుత్ సరఫరాలో కోత ఉన్నప్పుడు ఇబ్బంది కలుగుతోంది. గత ప్రభుత్వంలో 4 నుంచి 6 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండేది. అది కూడా ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. నాలుగున్నరేళ్లుగా 9 గంటల పాటు విద్యుత్ సరఫరా ఇస్తున్నారు. కొత్తగా చేపట్టే స్కీము వల్ల మెట్ట వ్యవసాయానికి ఎంతో మేలు జరుగుతుంది. కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుంది. సాగునీటి ఎద్దడి పరిష్కారం అవతుంది.

– లకంసాని శ్రీనివాస్, రైతు, చిన్నాయగూడెం, దేవరపల్లి మండలం

ఉత్పత్తితో పాటు ఉపాధీ మెరుగు



చాన్నాళ్లుగా సామిల్లు నడుపుతున్నాము. దీంతో పాటు శ్రీ అనంతలక్ష్మి స్మాల్ స్కేల్ డోర్స్ ఇండస్ట్రీ ఉంది. విద్యుత్ సరఫరాలో కోతలు ఎక్కువగా ఉండడం వల్ల పరిశ్రమ నడపడంలో ఇబ్బంది కలుగుతోంది. వ్యవసాయానికి కరెంటు ఇస్తున్న టైములో పరిశ్రమకు నిలుపు చేస్తున్నారు. దీనివల్ల ఉత్పత్తి అంతంత మాత్రంగా ఉంటోంది. ఆర్‌డీఎస్ఎస్ స్కీము పనులు పూర్తయితే పారిశ్రామిక రంగానికి చాలా ఉపయోగం. ఉత్పత్తి పెరగడంతో పాటు ఎక్కువ మంది కార్మికులకు ఉపాధి కలుగుతుంది.

– మాదవరపు వెంకటేశ్వరరావు, శ్రీఅనంతలక్ష్మి ఇండస్ట్రీ (డోర్స్), దేవరపల్లి

సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించండి

హోంమంత్రి తానేటి వనిత



చాగల్లు మండలం నెలటూరులో మాట్లాడుతున్న మంత్రి తానేటి వనిత

చాగల్లు: ప్రభుత్వం ఇప్పటివరకూ అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని జీసీఎస్ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లను రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత కోరారు. నెలటూరులో సీతారామ కల్యాణ మండపం వద్ద శనివారం జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హోం మంత్రి హాజరై భవిష్యత్ కార్యాచరణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడచిన నాలుగున్నరేళ్లలో మంచి జరిగిందని అనుకుంటేనే మళ్లీ తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ధైర్యంగా చెప్పిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని అన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సీఎం జగన్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. వారికి కావాల్సిన సేవలను వారి ఇంటి ముంగిటకు తీసుకు వచ్చారన్నారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీలకు ముడుపులు చెల్లిస్తేకానీ పథకాలు అందేవి కావని గుర్తు చేశారు. చంద్రబాబు పాలనలో ప్రజలు ఇబ్బందులు పడిన వైనం, జగనన్న పాలనలో ప్రజలు సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్న వైనాన్ని బేరీజు వేసుకోవాలన్నారు. సీఎం జగన్ ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చారన్నారు. హయాంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతోందన్నారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మట్టా వీరాస్వామి, జెడ్పీటీసీ సభ్యులు గారపాటి విజయదుర్గ శ్రీనివాస్, వైఎస్ ఎంపీపీ జుజ్జవరపు రామచంద్రరావు, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు ప్రసంగించారు. పార్టీ సీనియర్ నాయకులు లకంసాని సూర్యప్రకాశరావు, గేడా శ్యామ్, సొసైటీ అధ్యక్షులు సుంకర రాయుడు, ఆత్కూరి గోపిచంద్, ముప్పిడి మహలక్ష్ముడు తదితరులు పాల్గొన్నారు.

గర్భస్థ పిండ లింగ నిర్ధారణపై కఠిన చర్యలు

రాజమహేంద్రవరం రూరల్: గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేసినట్లు రుజువైతే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత హెచ్చరించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టరేట్‌లో శనివారం జరిగింది. కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ గర్భస్థ పిండం లింగ నిర్ధారణ చట్టాన్ని ఉల్లంఘించిన వారికి మూడేళ్ల జైలు శిక్ష రూ.10వేల జరిమానా విధిస్తారన్నారు. రెండోసారి తప్పు చేస్తే ఐదేళ్ల జైలుశిక్షతో పాటు వైద్య ధ్రువీకరణ పత్రాలను రద్దు చేస్తామన్నారు. ఇలాంటి సమాచారం తెలిస్తే 102, 104 టోల్ ఫ్రీ నంబరుకు తెలియజేయవచ్చన్నారు. జిల్లాలో మాతా, శిశు మరణాలు సంభవించకుండా వైద్యాధికారులు సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

శిక్షణ, ప్రోత్సాహంతో విజయకేతనం

- యువతతోనే రాష్ట్ర భవిష్యత్తు
- ఆర్పీఎల్ ఆక్షన్‌లో ఎంపీ భరత్ రామ్



ఆర్‌పీఎల్ ఆక్షన్‌లో మాట్లాడుతున్న ఎంపీ భరత్ రామ్

ప్రకాశం నగర్ (రాజమహేంద్రవరం): యువతకు సరైన శిక్షణ, ప్రోత్సాహం ఉంటే తప్పక ఆయా రంగాలలో రాణిస్తారని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. స్థానిక వీఎల్ పురం ఏపీఎస్ఈబీ ఇంజినీరింగ్ గెస్ట్ హౌస్‌లో శనివారం రాజమండ్రి ప్రీమియర్ లీగ్ సీజన్ -6 (ఆర్పీఎల్) ఆక్షన్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ భరత్ రామ్ మాట్లాడుతూ ఆర్పీఎల్ చైర్మన్ అజ్జరపు వాసు మిత్ర బృందం గత ఐదు సీజన్లను విజయవంతంగా నిర్వహించిందని, ఈ ఏడాదీ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి యువతపైనే ఆధారపడి ఉందన్నారు. నాగుల చెరువు బజారులో స్టేడియం నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిధులు మంజూరు చేసినా, అనేక సాంకేతిక ఆటంకాలతో పనులు ముందుకు సాగడం లేదన్నారు. అయినా అక్కడ స్టేడియం నిర్మాణాన్ని ఆపేది లేదన్నారు. ఆర్పీఎల్ -6లో కొన్ని మ్యాచ్‌లను పోలీసు గ్రౌండ్స్‌లో, మరికొన్నింటిని నాగులు చెరువు బజార్‌లో ఫ్లడ్‌లైట్ల మధ్య నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. ఆర్పీఎల్ సీజన్ -7 నాటికి నాగుల చెరువు బజార్‌లో స్టేడియం నిర్మాణం పూర్తి చేయడమే తన సంకల్పమన్నారు. ఈ కార్యక్రమానికి స్వర్ణాంధ్ర వ్యవస్థాపకుడు గుబ్బల రాంబాబు అధ్యక్షత వహించారు. ఆర్పీఎల్ చైర్మన్ అజ్జరపు వాసు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుంచే శేఖర్ బాబు, మార్గాని సురేష్ పాల్గొన్నారు. కాగా.. పోటీల్లో ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 20 క్రికెట్ టీమ్‌లు పాల్గొంటాయి.

సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో..

గ్రూప్-1, 2 ఉద్యోగ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సు

- వేదిక : ఈ నెల 18న కాకినాడలో..
- గెస్ట్ స్పీకర్ : ప్రముఖ సివిల్స్ ఫ్యాకల్టీ బాలాలత
- లక్ష్యం : గ్రామీణ, పట్టణ విద్యార్థులకు గ్రూప్ 1, 2 పరీక్షలపై అవగాహన కల్పించడం

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): రాష్ట్రంలో గ్రూప్-1, 2 ఉద్యోగాల భర్తీకి త్వరలో ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో గ్రామీణ, పట్టణ విద్యార్థులను గ్రూప్-1, 2 స్థాయి ఉద్యోగులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సాక్షి ఎడ్యుకేషన్.కామ్ (www.sakshieducation.com) రాష్ట్రవ్యాప్తంగా ఉచిత అవగాహన సదస్సులు నిర్వహించనుంది. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు సాక్షి ఎడ్యుకేషన్.కామ్ తోడుగా ఉంటున్న విషయం మీ అందరికీ తెలిసిందే. ఎంతో మందిని పోటీ పరీక్షల్లో విజేతలుగా తీర్చిదిద్దుతున్న సివిల్స్ బోధన నిపుణురాలు బాలాలత గ్రూప్-1, 2 ఉద్యోగ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సుకు గెస్ట్ స్పీకర్‌గా హాజరు కానున్నారు. ఆమె అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయనున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సెల్: 89776 25795 నంబరుకు తమ పేరు, ఫోన్ నంబర్, జిల్లా వివరాలు వాట్సాప్‌లో పంపగలరు.

అవగాహన సదస్సు తేదీ : ఈ నెల 18వ తేది శనివారం.

వేదిక : దంటు కళాక్షేత్రం, మున్సిపల్ ఆఫీసు వెనుక, గాంధీ భవన్ పక్కన, కల్పనా సెంటర్, కాకినాడ

సమయం : ఉదయం 9.30 నుంచి 12.30 గంటల వరకూ..

వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ : 89776 25795

బ్రహ్మోత్సవం.. కడు రమణీయం

- కన్నుల పండువగా కోనేటిరాయని మహాపుష్పయాగం
- వాడపల్లి క్షేత్రంలో కొనసాగుతున్న ఉత్సవాలు




హనుమద్వాహనంపై కోదండపాణిగా స్వామి వారి ఊరేగింపు



వెంకన్న సన్నిధికి పోటెత్తిన భక్తులు



స్వామి వారికి అభిషేకాలు చేస్తున్న అర్చకులు



మహాపుష్పయాగం సందర్భంగా విరుల సిరుల్లో స్వామి వారు

ఆత్రేయపురం: పావన గౌతమీ గోదావరి తీరాన.. వాడపల్లి దివ్యక్షేత్రంలో శ్రీదేవీ భూదేవీ సమేతుడై స్వయంభువుగా వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు కడు రమణీయంగా జరుగుతున్నాయి. కన్నుల పండువగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలను వీక్షించేందుకు వేలాదిగా భక్తులు వర్షాలను సైతం లెక్క చేయకుండా తరలి వస్తున్నారు. ఉత్సవాల్లో మూడో రోజు శనివారం కావడంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దీంతో భక్తులు తాము మొక్కుకున్న ఏడు ప్రదక్షిణలను మాడ వీధుల్లో నిర్వహించారు. ఆలయం గోవింద నామస్మరణతో మారుమ్రోగింది.

బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి ఉభయ దేవేరులతో కొలువుదీరిన స్వామివారికి ఉదయం మహాపుష్పయాగం వైభవంగా జరిపించారు. దీనికి రావులపాలెం మండలం ఊబలంకకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త మేడపాటి శ్రీనివాసరెడ్డి (ఎమ్మెస్సార్), శ్రీదేవి దంపతులు భారీ సంఖ్యలో వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, పండ్లు, పట్టువస్త్రాలు సమర్పించారు. మహాపుష్పయాగం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవ కాంతులు : విద్యుద్దీప వెలుగుల్లో శోభిల్లుతున్న వాడపల్లి క్షేత్రం

నేటి కార్యక్రమాలు

ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, పంచామృత మండపారాధన, మహాస్నపనం, ప్రధాన హోమాలు, జగత్కల్యాణాన్ని కాంక్షిస్తూ శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తారు. సాయంత్రం స్వస్తివాచనం, ప్రధాన హోమాలు, నవగ్రహ హోమాలు, యోగ నారసింహ అలంకరణతో సింహ వాహన సేవ జరుగుతాయి. శ్రీనివాస కల్యాణంలో కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి దంపతులు పాల్గొని, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, సప్తకలశాభిషేకం, ప్రధాన హోమాలు, మహాపుష్పయాగం.. సాయంత్రం స్వస్తివాచనం, ప్రధాన హోమాలు, సహస్ర దీపాలంకరణ సేవ, దిగ్దేవతా బలిహరణ, విశేషార్చన తదితర వైదిక క్రతువులను పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

హనుమద్వాహనంపై కోదండపాణిగా..

వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు సాయంత్రం కోదండ రాముని అలంకరణలో హనుమద్వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వాహనంపై మేళతాళాలతో అంగరంగ వైభవంగా సాగిన ఊరేగింపుతో తమ చెంతకే వచ్చిన స్వామివారిని చూసి భక్తులు భక్తిపారవశ్యంతో తన్మయులయ్యారు. శ్రీరాముని సేవించేందుకు స్వామి హనుమ తహతహలాడతారు. ధర్మసంస్థాపన కోసం రావణ సంహారం చేసిన రామచంద్రమూర్తిగా దర్శనమిచ్చిన ఏడు శనివారాల వేంకటేశ్వరస్వామికి హనుమ స్వయంగా వాహనమయ్యారు. ఈ వాహన సేవను దర్శిస్తే కీర్తి, బుద్ధి లభిస్తాయని, భూతప్రేత పిశాచాలు దరి చేరవని, సంపూర్ణ ఆయురారోగ్యాలు ఒనగూడుతాయని భక్తులు విశ్వసిస్తారు.

ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు ఆధ్వర్యాన వేద పండితులు, అర్చకులు సుస్వరమైన మంత్రఘోషతో బ్రహ్మోత్సవ క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. హనుమద్ వేషధారణ ఏర్పాటు చేసిన ప్రాంతంలో భక్తులు సెల్ఫీలు తీ సుకున్నారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మ న్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈఓ ముదు నూరి సత్యనారాయణరాజు ఆధ్వర్యాన ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది పర్యవేక్షించారు.

పోటెత్తిన భక్తులు

వేలాదిగా తరలివచ్చిన భక్తుల గోవింద నామ స్మరణతో వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం మార్మోగింది. సుమారు 40 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. ప్రత్యేక దర్శనం, అన్న ప్రసాద విరాళాలు, వివిధ సేవలు, లడ్డూ ప్రసాదాల విక్రయం, విరాళాల ద్వారా స్వామి వారికి రూ.30,23,223 ఆదాయం సమకూరింది.

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, Kakinada District
SHORT TENDER NOTICE
Tenders invited from contractors for NIT No.141 to 144/2023-24, Dt. 04-11-2023 in 3 Districts (Kakinada, East Godavari & Konaseema) for 4 works Est. Cost of Rs.5.50 lakhs to Rs. 20.50 Lakhs for the works to Dr. B.R.Ambedkar Gurukulam for Boys at Godi (V) of Allavaram (M) in Dr. B.R.Ambedkar Konaseema District.
Last date for receipt of short tender notice Dt: 14-11-2023 upto 4.00 PM
Note : For further details can be viewed at https://tender.eprocurement.gov.in or contact 0884-2378457
(B.Radhakrishnaiah)
Executive Engineer, APEWIDC, Kakinada

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ ఎస్.రమణ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.99086 11188,
ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 93939 44595 & 91003 49279

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1. ఋణగ్రహీత: శ్రీ రత్నం వీర్రాజు, తండ్రి : శ్రీ కృష్ణమూర్తి, డి.నెం.4-137, రత్నం వారి వీధి, కడియపులంక, కడియం మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533126. హామీదారులు : 1) శ్రీమతి రత్నం రత్న కుమారి, భర్త : శ్రీ రత్నం వీర్రాజు, డి.నెం.4-137, రత్నం వారి వీధి, కడియపులంక, కడియం మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533126. 2) శ్రీ గంగుమళ్ళ సత్యనారాయణ, తండ్రి : శ్రీ లేటు వెంకట రావు, డి.నెం.11-268/1, కడియపులంక, తూర్పు గోదావరి జిల్లా - 533126. డిమాండ్ నోటీసు తేది: 03-04-2023.
బకాయి మొత్తం: తేది.02-04-2023 నాటికి రూ.1,38,99,879/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (ఏవైనా చెల్లింపులు ఉన్నయెడల తీసివేయబడును).
షెడ్యూల్ ఆస్తుల వివరములు :
రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.760/2019, తేది.25.02.2019 ప్రకారం శ్రీమతి రత్నం రత్న కుమారి, భర్త : శ్రీ రత్నం వీర్రాజు గారి పేరున గల ఆస్తి : తూర్పు గోదావరి జిల్లా, కడియం సబ్ రిజిస్ట్రీ, కడియం మండలం, వేమగిరి గ్రామ పంచాయితీ, వేమగిరి గ్రామం, ఆర్.ఎస్.నెం.43/1బి లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.13 సెంట్లకు సంబంధించి సబ్ -డివిజన్ ప్రకారం ప్రస్తుత ఆర్.ఎస్.నెం.43/1బి2 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.11 సెంట్లు, ఆర్.ఎస్.నెం.43/2 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.1.02 సెంట్లకు సంబంధించి సబ్-డివిజన్ ప్రకారం ప్రస్తుత ఆర్.ఎస్.నెం.43/2ఎ లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.17 సెంట్లు, ఆర్.ఎస్.నెం.43/2బి లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.17 సెంట్లు, ఆర్.ఎస్.నెం.43/2సి లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.17 సెంట్లు, దీనిలో పడమర వైపు ఎ.0.03 సెంట్లు కలిపి మొత్తం ఎ.0.48 సెంట్లు లేదా 2,323.2 చ॥గ॥ల (రోడ్డు విస్తరణ తరువాత - 1888.93 చ॥గ॥లు) విస్తీర్ణం గల జిరాయితీ మాగాణి భూమి అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయాలు మొ॥వాటితో సహా కలదు. హద్దులు : డాక్యుమెంట్ ప్రకారం: ఉత్తరం : వి. వెంకటాచలం గారికి చెందిన వ్యవసాయ భూమి, దక్షిణం : రత్న ప్లాస్టిక్ మరియు ఇతరులకు చెందిన వ్యవసాయ భూమి, తూర్పు : కె. వీర వెంకట సత్యనారాయణ గారికి అమ్మిన వ్యవసాయ భూమి, పడమర : ఎన్‌హెచ్-16 రోడ్డు. వాస్తవంగా హద్దులు : ఉత్తరం : వెలుగుబంటి వెంకటాచలం గారికి చెందిన వ్యవసాయ భూమి, దక్షిణం : 33' వెడల్పు రోడ్డు కొరకు వదిలిన స్థలం, తూర్పు : కొత్తపల్లి వీర వెంకట సత్యనారాయణ గారికి చెందిన వ్యవసాయ భూమి, పడమర : ఎన్‌హెచ్-16 రోడ్డు.
పైన తెలిపిన హద్దులలో విస్తీర్ణం ఎ.0.48 సెంట్లు లేదా 2,323.2 చ॥గ॥లు (రోడ్డు విస్తరణ తరువాత - 1888.93 చ॥గ॥లు), అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు.

రిజర్వు ధర : రూ.1,70,00,000/-	ధరావత్తు : రూ.17,00,000/-	బిడ్ పెంపుదల : రూ.20,000/-

2. ఋణగ్రహీత: శ్రీ ప్రగాడరెడ్డి రాంబాబు, తండ్రి : శ్రీ వెంకట రావు, డి.నెం.6-138, మహాలక్ష్మి గుడి వీధి, కడియపులంక, కడియం మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533126. హామీదారు : శ్రీ గంగుమళ్ళ సత్యనారాయణ, తండ్రి : శ్రీ లేటు వెంకట రావు, డి.నెం.11-268/1, కడియపులంక, తూర్పు గోదావరి జిల్లా - 533126. డిమాండ్ నోటీసు తేది: 03-04-2023.
బకాయి మొత్తం: తేది.02-04-2023 నాటికి రూ.1,18,64,060/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (ఏవైనా చెల్లింపులు ఉన్నయెడల తీసివేయబడును).
షెడ్యూల్ ఆస్తుల వివరములు :
రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.764/2019, తేది.25.02.2019 ప్రకారం శ్రీ ప్రగాడరెడ్డి రాంబాబు, తండ్రి : శ్రీ వెంకట రావు గారి పేరున గల ఆస్తి : తూర్పు గోదావరి జిల్లా, కడియం సబ్ రిజిస్ట్రీ, కడియం మండలం, వేమగిరి గ్రామ పంచాయితీ, వేమగిరి గ్రామం తాలూకా, ఆర్.ఎస్.నెం.42కు సంబంధించి సబ్ -డివిజన్ ప్రకారం ప్రస్తుత ఆర్.ఎస్.నెం.42/3 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.28.16 సెంట్లు, దీనిలో తూర్పు వైపు ఎ.0.09.52 సెంట్లు, ఆర్.ఎస్.నెం.42/4 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.28.16 సెంట్లు, ఆర్.ఎస్.నెం.42/5 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.28.16 సెంట్లు, దీనిలో పడమర వైపు ఎ.0.09.32 సెంట్లు కలిపి మొత్తం ఎ.0.47 సెంట్లు లేదా లేదా 2,274.8 చ॥గ॥ల (రోడ్డు విస్తరణ తరువాత - 1826.10 చ॥గ॥లు) విస్తీర్ణం గల జిరాయితీ మెట్ట భూమి అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయాలు మొ॥వాటితో సహా కలదు. హద్దులు : డాక్యుమెంట్ ప్రకారం: ఉత్తరం : వి. వెంకటాచలం గారికి చెందిన వ్యవసాయ భూమి, దక్షిణం : రత్న ప్లాస్టిక్ మరియు ఇతరులకు చెందిన వ్యవసాయ భూమి, తూర్పు : బందారు రాము గారికి చెందిన వ్యవసాయ భూమి, పడమర : రాయుడు శ్రీను గారికి చెందిన వ్యవసాయ భూమి. వాస్తవంగా హద్దులు : ఉత్తరం : రాంబాబు & ఇతరులు వదిలిన 33' వెడల్పు రోడ్డు, దక్షిణం : రత్న ప్లాస్టిక్ మరియు ఇతరులకు చెందిన వ్యవసాయ భూమి, తూర్పు : బందారు రాము గారికి చెందిన వ్యవసాయ భూమి, పడమర : రాయుడు శ్రీను గారికి చెందిన వ్యవసాయ భూమి.
పైన తెలిపిన హద్దులలో విస్తీర్ణం ఎ.0.47 సెంట్లు లేదా 2,274.8 చ॥గ॥లు (రోడ్డు విస్తరణ తరువాత - 1826.10 చ॥గ॥లు), అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు.

రిజర్వు ధర : రూ.1,23,25,000/-	ధరావత్తు : రూ.12,32,500/-	బిడ్ పెంపుదల : రూ.20,000/-

3. ఋణగ్రహీత: శ్రీ బందారు రాము, తండ్రి : శ్రీ బందారు సాంబయ్య, డి.నెం.2-300/1, బ్రాహ్మిన్స్ వీధి, బుర్రిలంక గ్రామం, కడియం మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533126. హామీదారు : శ్రీ గంగుమళ్ళ సత్యనారాయణ, తండ్రి : శ్రీ లేటు వెంకట రావు, డి.నెం.11-268/1, కడియపులంక, తూర్పు గోదావరి జిల్లా - 533126. డిమాండ్ నోటీసు తేది: 03-04-2023.
బకాయి మొత్తం: తేది.02-04-2023 నాటికి రూ.1,18,40,553/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (ఏవైనా చెల్లింపులు ఉన్నయెడల తీసివేయబడును).
షెడ్యూల్ ఆస్తుల వివరములు :
రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.765/2019, తేది.25.02.2019 ప్రకారం శ్రీ బందారు రాము, తండ్రి : శ్రీ బందారు సాంబయ్య గారి పేరున గల ఆస్తి : తూర్పు గోదావరి జిల్లా, కడియం సబ్ రిజిస్ట్రీ, కడియం మండలం, వేమగిరి గ్రామ పంచాయితీ, వేమగిరి గ్రామం, ఆర్.ఎస్.నెం.42కు సంబంధించి సబ్ -డివిజన్ ప్రకారం ప్రస్తుత ఆర్.ఎస్.నెం.42/5 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.28.16 సెంట్లు. దీనిలో తూర్పు వైపు ఎ.0.18.84 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.42/6 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.28.20 సెంట్లు. మొత్తం కలిపి ఎ.0.47.04 సెంట్లు లేదా 2,274.8 చ॥గ॥ల (రోడ్డు విస్తరణ తరువాత - 1815.73 చ॥గ॥లు) విస్తీర్ణం గల జిరాయితీ మెట్ట భూమి అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయాలు మొ॥వాటితో సహా కలదు. హద్దులు : డాక్యుమెంట్ ప్రకారం: ఉత్తరం : వి. వెంకటాచలం గారికి చెందిన వ్యవసాయ భూమి, దక్షిణం : రత్న ప్లాస్టిక్ మరియు ఇతరులకు చెందిన వ్యవసాయ భూమి, తూర్పు : వి. వెంకటాచలం గారికి చెందిన వ్యవసాయ భూమి, పడమర : ప్రగాడరెడ్డి రాంబాబు గారికి చెందిన వ్యవసాయ భూమి. వాస్తవంగా హద్దులు: ఉత్తరం : రాము & ఇతరులు వదిలిన 33' వెడల్పు రోడ్డు, దక్షిణం : రత్న ప్లాస్టిక్ మరియు ఇతరులకు చెందిన వ్యవసాయ భూమి, తూర్పు: వి. వెంకటాచలం గారికి చెందిన వ్యవసాయ భూమి, పడమర : ప్రగాడరెడ్డి రాంబాబు గారికి చెందిన వ్యవసాయ భూమి.
పైన తెలిపిన హద్దులలో విస్తీర్ణం ఎ.0.47.04 సెంట్లు లేదా 2,274.8 చ॥గ॥లు (రోడ్డు విస్తరణ తరువాత - 1815.73 చ॥గ॥లు), అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు.

రిజర్వు ధర : రూ.1,22,55,000/-	ధరావత్తు : రూ.12,25,500/-	బిడ్ పెంపుదల : రూ.20,000/-

4. ఋణగ్రహీత: శ్రీమతి కొత్తపల్లి దేవి రత్నమాల, భర్త : శ్రీ కొత్తపల్లి నాగేశ్వరరావు, డి.నెం.1-109బి, పిలక వారి వీధి, వలిచేరు గ్రామం, ఆత్రేయపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533235. హామీదారులు : 1. శ్రీ కొత్తపల్లి నాగేశ్వరరావు, తండ్రి : శ్రీ ఆదినారాయణ, డి.నెం.1-109బి, పిలక వారి వీధి, వలిచేరు గ్రామం, ఆత్రేయపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా. 2. శ్రీ గంగుమళ్ళ సత్యనారాయణ, తండ్రి: శ్రీ లేటు వెంకట రావు, డి.నెం.11-268/1, కడియపులంక, తూర్పు గోదావరి జిల్లా - 533126. డిమాండ్ నోటీసు తేది: 04-04-2023.
బకాయి మొత్తం: తేది.02-04-2023 నాటికి రూ.99,56,581/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (ఏవైనా చెల్లింపులు ఉన్నయెడల తీసివేయబడును).
షెడ్యూల్ ఆస్తుల వివరములు :
రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.761/2019, తేది.25.02.2019 ప్రకారం శ్రీ కొత్తపల్లి నాగేశ్వరరావు, తండ్రి : శ్రీ ఆదినారాయణ గారి పేరున గల ఆస్తి : తూర్పు గోదావరి జిల్లా, కడియం సబ్ రిజిస్ట్రీ, కడియం మండలం, వేమగిరి గ్రామ పంచాయితీ, వేమగిరి గ్రామం తాలూకా, ఆర్.ఎస్.నెం.42కు సంబంధించి సబ్ -డివిజన్ ప్రకారం కొత్త ఆర్.ఎస్.నెం.42/1 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.28.16 సెంట్లు, ఆర్.ఎస్.నెం.43/2 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.1.02 సెంట్లకు సంబంధించి సబ్ డివిజన్ ప్రకారం కొత్త ఆర్.ఎస్.నెం.43/2ఎఫ్ లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.17 సెంట్లు కలిపి మొత్తం ఎ.0.45.16 సెంట్లు లేదా లేదా 2,178 చ॥గ॥ల (రోడ్డు విస్తరణ తరువాత - 1501.30 చ॥గ॥లు) విస్తీర్ణం గల జిరాయితీ మెట్ట భూమి అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయాలు మొ॥వాటితో సహా కలదు. హద్దులు : డాక్యుమెంట్ ప్రకారం: ఉత్తరం : వి. వెంకటాచలం గారికి చెందిన వ్యవసాయ భూమి, దక్షిణం : రత్న ప్లాస్టిక్ మరియు ఇతరులకు చెందిన వ్యవసాయ భూమి, తూర్పు : రాయుడు శ్రీను గారికి చెందిన వ్యవసాయ భూమి, పడమర : కె. వీర వెంకట సత్యనారాయణ గారికి చెందిన వ్యవసాయ భూమి. వాస్తవంగా హద్దులు: ఉత్తరం : రాంబాబు & ఇతరులు వదిలిన 33' వెడల్పు రోడ్డు, దక్షిణం : రత్న ప్లాస్టిక్ మరియు ఇతరులకు చెందిన వ్యవసాయ భూమి, తూర్పు : రాయుడు శ్రీను గారికి చెందిన వ్యవసాయ భూమి, పడమర : కె. వీర వెంకట సత్యనారాయణ గారికి చెందిన వ్యవసాయ భూమి.
పైన తెలిపిన హద్దులలో విస్తీర్ణం ఎ.0.45.16 సెంట్లు లేదా 2,178 చ॥గ॥లు (రోడ్డు విస్తరణ తరువాత - 1501.30 చ॥గ॥లు), అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు.

రిజర్వు ధర : రూ.1,14,84,000/-	ధరావత్తు : రూ.11,48,400/-	బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఇ-వేలం తేది : 14-12-2023 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:15-11-2023 నుండి 13-12-2023 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్ : https://www.mstcecommerce.com/auctionhome/ibapi, టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 033-22901004ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు ఐదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక -1 : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు MSTC నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం MSTC బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించడమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDSను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 04-11-2023, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా